**రాగం : శుద్ధ ధన్యాసి (ఖరహరప్రియ రాగ జన్యం)**
**తాళం : ఖండ చాపు (జంపె తాళం)**

**రచన : కీ॥శే॥ మంచాళ జగన్నాథరావు**
**సంగీతం : ఎస్.రాజేశ్వరరావు**
**గానం : శ్రీమతి రావు బాలసరస్వతీ దేవి**

# 10. బంగారు పాపాయి

ప॥ బంగారు పాపాయి బహుమతులు పొందాలి
పాపాయి చదవాలి మా మంచి చదువు ॥బంగారు॥

చ॥1 పలుసీమలకు పోయి తెలివిగల పాపాయి
కళలన్ని చూపించి ఘనకీర్తి తేవాలి
ఘన కీర్తి తేవాలి ఘన కీర్తి తేవాలి ॥బంగారు॥

చ॥2 మా పాప పలికితే మధువులే కురియాలి
పాపాయి పాడితే పాములే ఆడాలి
ఏ దేశ మే జాతి ఎవరింటి దీ పాప
ఎవ్వరీ పాపాయి అని ఎల్లరడగాలి
పాపాయి చదవాలి మామంచి చదువు
పాపాయి చదవాలి మామంచి చదువు ॥బంగారు॥

చ॥3 తెనుగుదేశము నాది తెనుగుపాపను నేను
అని పాప జగమంత చాటి వెలయించాలి
మా నోములపుడు మాబాగ ఫలియించాలి ॥బంగారు॥